www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 31 ఆగస్టు 2025 8 పేజీలు

ఏలూరు పశ్చిమ గోదావరి

ఉగ్ర గోదావరి

కాజ్‌వేలు నీటమునగడంతో పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు

భద్రాచలంలో 47.6 అడుగులకు చేరిన నీటిమట్టం

ఆందోళనలో విలీన, లంక గ్రామాల ప్రజలు

కుక్కునూరులో రోడ్డుపైకి చేరిన వరద నీరు

ప్రజాశక్తి - కుక్కునూరు రూరల్

నాలుగు రోజులుగా గోదావరికి వరద ఉధృతి కొనసాగుతోంది. తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టుల్లో సామర్థ్యానికి మించి ఉన్న నీటిని దిగువకు వదలడంతో గోదావరికి భారీగా వరద నీరు చేరుతోంది. ఇప్పటికే గత 16 రోజులుగా కుక్కునూరు, దాచారం మధ్య గుండేటి వాగు కాజ్‌వే ముంపులోనే ఉండడంతో 12 గిరిజన గ్రామాలకు రాకపోకలు నిలిపోయాయి. గోదావరి వరద క్రమంగా పెరుగుతుండడంతో శనివారం ముత్యాలంపాడు, వింజరం మధ్య పాలవాగు కాజ్‌వే పైకి వరదనీరు చేరడంతో మూడు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భద్రాచలంలో ..6లో

రేపు భీమవరంలో సోషలిజం విశిష్టతపై సెమినార్

విచ్చేస్తున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు

ప్రజాశక్తి - భీమవరం

సోషలిజం విశిష్టత అనే అంశంపై సెప్టెంబర్ ఒకటో తేదీన సెమినార్ నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక త్యాగరాజ భవనంలో నిర్వహించే ఈ సెమినార్‌కు ముఖ్య వక్తగా సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ప్రపంచంలో ప్రస్తుతం రెండు వ్యవస్థలు ఉన్నాయని, ఒకటి పెట్టుబడిదారీ వ్యవస్థ, రెండోది సోషలిస్టు వ్యవస్థ అని తెలిపారు. పెట్టుబడిదారీ దేశాలు సాంకేతికంగా అభివృద్ధి చెందినా ప్రజలందరి సమస్యల పరిష్కారం చేయలేకపోయాయని ..6లో

సిపిఎం నేత విమల కన్నుమూత

నివాళులర్పించిన రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వైవి, బలరాం, రమాదేవి

సిపిఎం, ఐద్వా పతాకాలను కప్పిన జిల్లా నేతలు

ఆశ్రం ఆసుపత్రికి భౌతికకాయం అప్పగింత

8లో..

వెంకటేశ్వరరెడ్డికి డాక్టరేట్

ప్రజాశక్తి - ఉంగుటూరు

నారాయణపురం అరవింద శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతిక శాస్త్ర విభాగ అధ్యాపకులు వెంకటేశులురెడ్డి ప్రతిష్టాత్మకమైన హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ, స్కూల్ ఆఫ్ ఫిజిక్స్ నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.వెంకటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ డి.రెడ్డయ్య, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కొండా రవి, సిబ్బంది అభినందనలు తెలిపారు. హైదరాబాద్ కేంద్రీయ విద్యాలయంలో ప్రొఫెసర్ విమ్మెత్తల శేషు బాయ్ ప్రొఫెసర్ ఎస్.శ్రీనాథ్‌ల మార్గనిర్దేశకత్వంలో "ఫ్యాక్టర్స్ దట్ ఇన్ఫ్లుయెన్స్ కరెంట్ డెన్సిటీ అండ్ ఫ్లెక్స్ పిన్నింగ్ ఇన్ టెక్చర్ మిక్స్ రేర్ ఎర్త్ సూపర్ కండక్టర్ కాంపోజిట్ విత్ నానో పార్టికల్ అడిషన్" అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టాను పొందారు. ఈ పరిశోధన మూలంగా విద్యుత్‌ను ఎటువంటి నిరోధం లేకుండా ప్రసారం చేయడానికి సూపర్ కండక్టర్‌ను తయారు చేశారు.

డాక్టరేట్ అందుకుంటున్న వెంకటేశ్వరరెడ్డి

బి.వెంకటేశ్వరరెడ్డిని కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, కళాశాల ప్లానింగ్, డెవలప్‌మెంట్ కౌన్సిల్ సభ్యులు అభినందించారు. వ్యవసాయ పనులు చేసుకునే బొగ్గల మునిస్వామి రెడ్డి, సావిత్రి దంపతుల కుమారుడిగా తాను ఎంతో గర్వపడుతున్నానని, ఈ పరిశోధనలో తనకు సహ కరించిన ఆచార్యులు శేషు భాయ్, ఎస్. శ్రీనాథ్‌లకు మిత్ర బృందానికి అధ్యాపక సిబ్బందికి, సహ పరిశోధకులు డాక్టర్ దేవేంద్ర కుమార్, డాక్టర్ పవన్‌కు మార్‌లకు జీవి త భాగస్వామి దీపిక, సోదరులు హిమాచల పతిరెడ్డిలకు వెంకటేశ్వరరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ పిజె.అమృతం

కిల్కారి సేవలపై అవగాహన అవసరం

డిఎంహెచ్ఒ పిజె.అమృతం

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

కిల్కారి సేవలపై అవగాహన అవసరమని డిఎంహెచ్ఒ పిజె.అమృతం అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ఆశ నోడల్ ఆఫీసర్స్ మీటింగ్‌లో కిల్కారి సేవలపై రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ పిజె.అమృతం మాట్లాడుతూ కిల్కారి కాల్స్ వచ్చినప్పుడు పూర్తిగా సమాచారాన్ని వినే గర్భిణులు, బాలింతల సంఖ్య పెరగాలని చెప్పారు. దీని కోసం సూపర్‌వైజర్లందరూ డైలీ ఫాలోఅప్ చేయాలని, కిల్కారి కాల్స్ ప్రాముఖ్యత గురించి గర్భిణులకు, బాలింతలకు తెలియచేయాలని సూచించారు

పరిసరాలు పరిశీలిస్తున్న సిబ్బంది

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

భారీ వర్షాలకు నీట మునిగిన వార్డుల్లో, వీధుల్లో శానిటేషన్, డ్రెయినేజీ శుభ్రం చేయిస్తూ ప్రజల ఇబ్బందులు తెలుసుకుని పరిష్కరిస్తున్న మంత్రి సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది శనివారం ఏడో సచివాలయంలో పర్యటించారు. ఉదయం 11 గంటలైనా ఎనిమిది మంది సిబ్బందిలో ఇద్దరు మాత్రమే ఉద్యోగ విధుల్లో ఉండగా మిగిలిన ఆరుగురు గైర్హాజరైనట్లు గుర్తించారు. అడ్మిన్ సెక్రటరిని కొన్ని వివరాలు అడుగగా సరైన సమాధానం లేకపోవడంతో మొత్తం ఆరుగురు సిబ్బందికి మెమోలు జారీ చేయాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు. పారిశుధ్యం అధ్వానంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మహిళల రక్షణ కవచంగా శక్తి యాప్

నూజివీడు టౌన్ : బాలికలు, మహిళల రక్షణ కోసం శక్తి యాప్ రక్షణ కవచంగా నిలుస్తుందని నూజివీడు డిఎస్‌పి కెవివిఎన్‌వి.ప్రసాద్ అన్నారు. పట్టణంలోని ఎంప్లాయీస్ కాలనీలో ఉన్న శ్రీ మడుపల్లి తాతయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థులకు శనివారం మాదకద్రవ్యాలు, బాలికలపై దాడులుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నూజివీడు పట్టణ సిఐ పి.సత్యశ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాతూరి తేజేంద్ర, అధ్యాపకులు పాల్గొన్నారు.

'గణపవరాన్ని పశ్చిమలో కొనసాగించాలి

ప్రజాశక్తి - భీమడోలు

ఉంగుటూరు నియోజకవర్గ పరిధిలోని గణపవరం మండలాన్ని పశ్చిమగోదావరి జిల్లాలో కొనసాగించాలని అఖిలపక్ష బృందం కోరింది. ఈ మేరకు గణపవరం మండలంలోని 25 గ్రామాలకు చెందిన ప్రజల సంతకాలతో కూడిన వినతి పత్రాలను తయారు చేశారు. వాటిని అఖిలపక్షం నాయకులకు అందించారు. ఈ నేపథ్యంలో అఖిలపక్షం నాయకులు, ప్రముఖులు భీమడోలులోని టిడిపి కార్యాలయానికి శనివారం చేరుకున్నారు. అక్కడ వారు ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులును కలిశారు. మండలంలోని వివిధ గ్రామాలు చేసిన తీర్మాన పత్రాలను ఆప్కాబ్ ఛైర్మన్‌కు అందించారు.

వైసిపి మండల ఉపాధ్యక్షులుగా వెంకటరమణ

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

వైసిపి మండల ఉపాధ్యక్షులుగా లక్కబత్తుల వెంకటరమణ, మండల యువజన విభాగ అధ్యక్షులుగా గంజి వినోద్, తదితరులు కమిటీ విభాగ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. పట్టణంలోని వైసిపి కార్యాలయంలో మండలాధ్యక్షులు ఓరుగంటి నాగేంద్ర ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు, యువజన విభాగ అధ్యక్షులు, అనుబంధ సంఘాల కమిటీ అధ్యక్షులను శనివారం ఎన్నుకున్నారు. చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ విజయరాజు మాట్లాడారు. కష్టపడేవారిని పార్టీ ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకుంటుం దని చెప్పారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భం గా ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

MUNICIPAL CORPORATION, ELURU

TENDER NOTICE No.156/General/2025-26, Dated.26.08.2025

The Commissioner, Municipal Corporation, Eluru inviting tenders from the interested, eligible Contractors for **"Construction of CC Drains and Roads in SMR Nagar in Eluru Municipal Corporation."** with an amount of Rs.104.04 Lakhs for 4 works.

Last date for receipt of application towards tender schedule is 03.09.2025. Last date of receipt of tenders is 04.09.2025. Further details can be known from this office detailed tender notice or Contact Commissioner, Municipal Corporations, Eluru, Eluru District (Phone/Fax: 08812-232101.)

Sd/- Commissioner
Municipal Corporation, Eluru.

CHANGE OF NAME

I, CHAPPIDI SRINIVASA RAO, S/o. Veeraraju, Resident of D.No. 7-1/1, S.M.R Nagar, Sri Venkata lakshmi Nilayam, ELURU, Eluru District - 534 005 A.P. Have Changed my name from **CHAPIDI SRINIVASA RAO** (OLD NAME) TO **CHAPPIDI SRINIVASA RAO** (NEW NAME) hence forth I am being called as **CHAPPIDI SRINIVASA RAO** (NEW NAME) for all purposes.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

నా పేరు **బొచ్చు సుజాత** మా భర్త పేరు (లేటు) **బొచ్చు శ్రీను** మా ఇంటి అడ్రస్ డోర్. నెం.7-20-9/2, తాడేపల్లిగూడెం మున్సిపాలిటి, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ నేను ది.20-08-2025వ తేదీన నా కుమార్లు గారి పేరున అనగా **1.నాని, 2.భరత్,** వార్ల పేరున రిజిస్ట్రీ కాబడిన **1403/2009** దస్తా వేజునకు ఒరిజనల్ లింకు దస్తావేజులునెం.**999/1997**నేను తీసుకొని మా ఇంటి వద్ద నుండి నా ద్విచక్ర వాహనంపై అనగా పాతూరు నుండి తాడేపల్లి గూడెం తాలుకు ఆఫీస్ సెంటర్నకు వచ్చుచుండగా మార్గమధ్యములో ఎచట నో జారిపడిపోయింది. ఎవరికైనా దొరికినచో మా ఫోన్ నెంబర్ కి సంప్రదించండి: **80965 83358**

COURT NOTICE

IN THE COURT OF THE SPECIAL JUDICIAL MAGISTRATE (EXCISE) IV ADDL. JUNIOR CIVIL JUDGE COURT, ELURU, W.G.DIST.

O.S.NO.231/2025

Between:
Vanapalli Vara lakshmi ...Plaintiff
And
D1.Bangaru Prabhu, S/o.Venkata Rao, Age 30 Yrs, working as Gang Mazdoor in Municipal Administration, Eluru.
D2.Bangaru Lakshmi, W/o.Venkata Rao, Age 55 Yrs, C/o.Bangaru Prabhu, Municipal Office, Eluru.
...Defendants

మీపై, పైన తెలిపిన దావా, బాకీ సొమ్ము రాబట్టుకొనే నిమిత్తం సదరు కోర్టులో వాది గారు దాఖలు చేసియున్నారు. కావున మీరు **ది.25-09-2025వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** కోర్టులో హాజరు అయి స్వయంగా గాని లేకపోతే మీ తరుపున ప్లీడర్ గారి ద్వారా గాని వాదనలు జరుపుకొనవచ్చును. అట్లు కాని యెడల సదరు దావాను మీ పరోక్షము తీర్మానించెదరని యిందుమూలముగా తెలియజేయడమైనది.

B.V.RAGHAVA SARMA,
Eluru — Advocate, Eluru.
Dt.26-08-2025 — Cell: 9848592285

వేలం ప్రకటన

మహారాజశ్రీ నర్సాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No.03/2023 in O.S.No.136/2016

Between:
DHR/వాది : ఉంగరాల మురళీకృష్ణ, S/o.చిన భాస్కరరావు, వేములదీవి పడమర, నర్సాపురం మండలం, ప.గో.జిల్లా.
And
JDR/ప్రతివాది: కోడి శ్రీనివాస్, S/o.రామారావు, తూర్పుతాళ్ళు, నర్సాపురం మండలం, ప.గో.జిల్లా.

పై నెంబరు వేలం గ్రంధంలో DHRకు రావలసిన డిక్రీ బాకీ వగయిరాల నిమిత్తం JDR తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని ది.23-09-2025వ సం.రం తేదీన పై కోర్టు వారు ఉదయం 10.30 ని॥లు లగాయితు నర్సాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు వేలం వేయుదురు. కావున కావలసిన వారు సదరు వేలం పాటలో పాల్గొని పాట పాడుకోవలసిందిగా ఇందు మూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు :

పశ్చిమగోదావరి జిల్లా, నర్సాపురం మండలం, మొగల్తూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన తూర్పుతాళ్ళు గ్రామ పంచాయితీ ఏరియాలోని తూర్పుతాళ్ళు గ్రామం తాలూకు JDR యొక్క స్వాధీన సంపూర్ణ హక్కు భుక్తములలో గల జిరాయితీ మెరక ఆర్.యస్.నెం. 61/10లో య.0-22 సెంట్లు భూమికి హద్దులు : **తూర్పు:** కోడి వెంకన్న గారి తాలూకు 'C' షెడ్యూలు ఆస్థి **పడమర:** గ్రామ దేవత గారి భూమి మరియు కోడి పెద్దిరాజు గారి భూమి **దక్షిణం:** పులపర్తి సూర్యారావు గారి భూమి **ఉత్తరం:** రోడ్డు
యీ హద్దుల మధ్య గల య.0-22 సెంట్లు భూమిన్ని, అందులో గల నానా విధ ఫలవృక్షములతో సహా
DHR Value : Rs.7,50,000/-
Amina Value : Rs.22,00,000/-
SRO Market Value : Rs.3,96,000/-
(By Court Order)

U.సత్యనారాయణ, యమ్.ఎ.బి.యల్
నర్సాపురం — అడ్వకేట్, నర్సాపురం.
తేది.30-08-2025 — సెల్: 9347355477

వేలం ప్రకటన

మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P.No.22/2024 in O.S.No.96/2016

DHR : కటికిరెడ్డి నరశింహరావు
Vs
JDRs : మేకా మహలక్ష్మి (Died) వగైరా

డిక్రీ బాకీ రాబట్టు కొనుటకు గాను యీ దిగువ తెలియపర్చిన ఆస్తిని ది.22-9-2025వ సం॥రం తేది ఉదయం 10.30 ని॥లకు పైకోర్టు వారి ఎదుట వేలం వేయబడును. కావలసిన వారు వచ్చి పాడుకొనవచ్చును.

షెడ్యూలు

West Godavari District, Palakole Mandalam, Palakole Sub-Registry Palakole Municipal area old 26th ward, New 17th ward, R.S.No.210 Assessment No.107906767 an RCC Building Door No.33-3-38 in an Extent of 90-0-00 Sq. Yards Situated in the following Boundaries.
East : Daba House of Relangi Prasad
South: House site of Tirumala Satyanaryana
West: Municipal Road
North: Joint Land
DHR Value - 15,00,000/-
Amin Value - 25,00,000/-
With all easementary rights

Kanuri Swami Naidu
నరసాపురం — Advocate, Narasapur.

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ వారి కోర్టులో

E.A.No.100/2025 in E.P.No.47/2013 in O.S.No.50/2003

Between:
1.నిమ్మల రామలక్ష్మి (Died)
2.నిమ్మల గణేష్‌బాబు మరియు వగైరా ...పిటిషనర్సు/DHr's
అండ్
నిమ్మల పరశురాముడు (Died) మరియు వగైరా ...రెస్పాండెంట్లు/JDr's
టు: 3వ రెస్పాండెంట్లు/3వ JDr
నిమ్మల వీరరాఘవులు, తండ్రి : పరశురాముడు, అడవీకొలను గ్రామం, నిడమర్రు మండలం, ప.గో.జిల్లా. ఆంధ్రప్రదేశ్.
5వ రెస్పాండెంట్లు/5వ JDr :
నిమ్మల వెంకటేశ్వరరావు, తండ్రి : పరశురాముడు, అడవికొలను గ్రామం, నిడమర్రు మండలం, ప.గో.జిల్లా. ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు పిటిషనర్స్ DHR గ్రంథములో 3వ రెస్పాండెంట్లు, 3వ JDr మరియు 5వ రెస్పాండెంట్లు/5వ JDrకి నోటీసులు పంపగా సదరు 3వ 5వ రెస్పాండెంట్లు నోటీసు సంగతులు తెలిసియుండి నోటీసులు తీసుకొనకుండా evade చేయుచున్నందున Substitute Service ద్వారా అమలు జరుపుటకు గాను ది.**10-09-2025**వ సం॥రం తేదికి శ్రీకోర్టు వారు Order చేసినారు కావున ది.10.9.2025న వాయిదా రోజు ఉదయం గం.10-30 ని॥లకు పైకోర్టులో మీరు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీపై పరోక్షమందు పై నెంబరులో నోటీసులు తీర్మానించబడును ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(By Order)

BVSRK Manohar
పిటీషనర్స్/DHR, Advocate,
తాడేపల్లిగూడెం — Tadepalligudem,
తేది:29-08-2025 — Cell:9441054463

స్థిరాస్తి వేలం ప్రకటన

మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు

ఇ.పి.నెం.28/2017 ఇన్ ఎఎ/సిఎఫ్/నెం.150/2015

Between:
మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, భీమవరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్ ...డిక్రీ హోల్డర్
And
ఆచంట నాగ సత్య శ్రీనివాస ప్రభాకర్ and 4 Others ...జడ్జిమెంట్ డెబిటర్స్
5వ జెడిఆర్: శిరిగినీడి అంజిబాబు, S/o.కాశీ విశ్వనాధం, డోర్‌నెం.8-6-44, శివాలయం దగ్గర, కుమ్మరపేట, నర్సాపురం, ప.గో.జిల్లా.

పై నెంబరులో డిక్రీ వసూలు నిమిత్తం 5వ జెడిఆర్ తాలూకు ఈ క్రింది తెలిపిన ఇ.పి. షెడ్యూల్స్ దాఖలా స్థిరాస్తులను (1,2,3 ఐటమ్స్) ది.15-09-2025వ తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 ని॥లకు బహిరంగ వేలము జరుగునని తెలియపరచటమైనది. కావున వేలం పాటలో పాల్గొనువారు వేలం పాటలో పాల్గొనవచ్చును.

5వ జెడిఆర్‌కు చెందిన ప్రోపర్టీ షెడ్యూల్స్ వివరములు: ఐటమ్ నెం.1 :
పశ్చిమ గోదావరి జిల్లా, నర్సాపురం సబ్-రిజిస్ట్రారు ఆఫీసులో డాక్యుమెంటు నెం.2620/2012, నర్సాపురం మున్సిపల్ ఏరియా 1వ వార్డు మాధవాయిపాలెం, లాకుపేట పెంకుటిల్లు డోర్ నెంబరు 5-1/1-16, సర్వే నెంబరు 150/1లో గల చ॥గ॥ 400కు అసెస్‌మెంటు నెం.1077001871కు ఈ క్రింది సరిహద్దులు.
తూర్పు: అ.60-09 మండా సూరిబాబు గారి స్థలం. **దక్షిణం:** అ.55-09 Wall of Dudey Toju జాన్సీ లక్ష్మీబాయి, **పడమర:** అ.68-06 గంటా సూర్యనారాయణ గారి స్థలం. **ఉత్తరం:** అ.55-09 (15అ.) మెయిన్‌రోడ్.
డిక్రీ హోల్డర్ విలువ: రూ.8,00,000/-
జెడిఆర్ విలువ : తెలియచేయలేదు
అమీనా విలువ: రూ.18,00,000/-
ఐటమ్ నెం.2 : పశ్చిమ గోదావరి జిల్లా, నర్సాపురం సబ్-రిజిస్ట్రారు ఆఫీసులో డాక్యుమెంటు నెం.427/2012, నర్సాపురం మున్సిపల్ ఏరియా 1వ వార్డు, మాధవాయిపాలెం, లాకుపేట, ఖాళీ స్థలం డోర్‌నెం.5-1/1-16, సర్వే నెంబరు 150/1లో గల చ॥గ॥348 కు ఈ క్రింది సరిహద్దులు.
తూర్పు: అ.52-0 పంట బోది. **దక్షిణం:** అ.54-3 (అ.15) ఉమ్మడి మార్గం. **పడమర:** అ.53-0 పోలిశెట్టి దుర్గా శ్రీనివాస్ గారి స్థలం through sale agreement cum GPA. **ఉత్తరం:** అ.65-0 కొల్లు ఏసుదాసు గారి స్థలం.
డిక్రీ హోల్డర్ విలువ: రూ.7,00,000/-
జెడిఆర్ విలువ : తెలియచేయలేదు
అమీనా విలువ : రూ.16,00,000/-
ఐటమ్ నెం.3: పశ్చిమ గోదావరి జిల్లా, మొగల్తూరు సబ్-రిజిస్టార్ ఆఫీసులో డాక్యుమెంటు నెం.2202/2011, సీతారామపురం సౌత్ విలేజ్ పంచాయతి ఏరియాలో జిరాయితీ మెరక పూరా య.0.22 సెంట్లులో సర్వే నెంబరు 315/2కు ఈ క్రింది సరిహద్దులు.
తూర్పు: కూనపరెడ్డి చంద్రరావు గారి స్థలం, **దక్షిణం:** కూనపరెడ్డి సత్యన్నారాయణ గారి స్థలం, **పడమర:** మాదాసు పరశురామ్ గారి స్థలం, **ఉత్తరం:** పుంత.
డిక్రీ హోల్డర్ విలువ : రూ.6,00,000/-
జెడిఆర్ విలువ : తెలియచేయలేదు
అమీనా విలువ : రూ.12,00,000/-
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

నర్సాపురం — **ఎం.సత్యకృష్ణ**
తేది.30-08-2025 — అడ్వకేట్, నర్సాపురం

మహిళలకు తగిన గుర్తింపు ఇవ్వాలి

ఐద్వా జిల్లా మహాసభలో రాష్ట్ర కార్యదర్శి రమాదేవి, సహాయ కార్యదర్శి శ్రీదేవి


మహాసభలో మాట్లాడుతున్న రమాదేవి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, కాని రెండో తరగతి మహిళగానే పరిగణిస్తున్నారని, తగిన గుర్తింపు ఇవ్వాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి, రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీదేవి డిమాండ్ చేశారు. అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రెండో జిల్లా మహాసభ స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సీనియర్ నాయకురాలు ఎం.వరలక్ష్మి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మహాసభకు పి.హైమావతి, ఎన్.పద్మాంజలి, ఎన్.నిర్మల అధ్యక్షవర్గం గా వ్యవహరించారు. ముందుగా జిల్లా సీనియర్ నాయకురాలు జి.విమలకు సంతాపం తెలియజేస్తూ నివాళులర్పించారు. అనంతరం మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి, రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీదేవి మాట్లాడు తూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, కాని రెండో తరగతి మహిళగానే పరిగణిస్తున్నారని అన్నారు. రోజురోజుకీ పెరుగుతున్న ధరలకు తగ్గట్టుగా ఆదాయాలు లేక చాలామంది మహిళలు మైక్రోఫైనాన్స్ దగ్గర అప్పులు చేయాల్సిన పరిస్థితి వస్తుందని, ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి ఎ.శ్యామలారాణి మూడేళ్ల కార్యక్రమాలు, నిర్మాణ నివేదికను ప్రవేశపెట్టారు. మహాసభకు సంఘీభావంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మొడియం నాగమణి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ మహిళా సమస్యలపై, మహిళలపై రోజురోజుకు పెరుగుతున్న దాడులను ఈ సభల్లో చర్చించి సమస్యల పరిష్కారానికి నిలబడే మహిళా సంఘానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రతినిధులు వారి మండలాల్లో సమస్యలపై మాట్లాడారు. మహాసభలో జె.హరీష, ఎం.అరుణ, కుమారి ఎం.కుమారి, శిరీష, ఎస్కె.గాయత్రి, బి.సుధారాణి, ఏసుమణి, కె.రామలక్ష్మి, ఎం.శ్రీదేవి తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ మహాసభకు జిల్లాలోని వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు హాజరయ్యారు.

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

జిల్లా మహాసభలో ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి

మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి

ప్రజాశక్తి - తణుకు

ఆశా వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించాలని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమస్యల పరిష్కారానికి చొరవ చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి డిమాండ్ చేశారు. స్థానిక ఎన్‌జిఒ హోమ్‌లో శనివారం నిర్వహించిన జిల్లా నాలుగో మహాసభలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆశా వర్కర్ల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని, అశ్రద్ధను ఆమె ఖండించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశా వర్కర్లకు వేతనాలు పెంచలేదని, తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రభుత్వ పనులు చేస్తున్నారని చెప్పారు. ఆశా వర్కర్లుకు జీతాలు పెంచాలని కోరారు. ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.పోచమ్మ మాట్లాడుతూ అనారోగ్యం, కుటుంబ అవసరాల కోసం ఒక్క రోజు కూడా సెలవు ఇవ్వకుండా కిందిస్థాయిలో తీవ్ర ఒత్తిడి చేస్తున్నారన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు మాట్లాడుతూ ఆశా వర్కర్ల పోరాటానికి సిఐటియు ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తుందన్నారు. ఈ మహాసభకు జిల్లా అధ్యక్షులు చింతపల్లి లక్ష్మి, వరలక్ష్మి, రూప, ప్రశాంతి అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఐద్వా జిల్లా కార్యదర్శి పి.పూర్ణ, కోశాధికారి కె.తులసి, మధ్యాహ్న భోజనం వర్కర్స్ సీనియర్ జిల్లా కార్యదర్శి అజయకుమారి, ఐకెపి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎ.నిర్మలదేవి పాల్గొన్నారు.

సిపిఎం నాయకత్వంపై సోమయ్య విమర్శలు తగవు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సిపిఎం నుంచి బహిష్కరణకి గురైన బి.సోమయ్య సిపిఎం నాయకత్వంపై చేసిన విమర్శలను సిపిఎం ఏలూరు నగర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు పార్టీ నగర కార్యదర్శి పంపన రవికుమార్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత సంవత్సరన్నర కాలంలో అనేకసార్లు హెచ్చరించి, చివరికి క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సోమయ్యపై పార్టీ జిల్లా కమిటీ ఏకగ్రీవ నిర్ణయంతో సస్పెండ్ చేసినట్లు తెలిపారు. అయినా సోమయ్య ప్రవర్తనలో మార్పు రాకపోగా నాయకత్వంపై అవాస్తవ బహిరంగ ఆరోపణలకు దిగారని పేర్కొన్నారు. పార్టీ పూర్తికాలం కార్యకర్తగా పని చేసిన సోమయ్యకు కమ్యూనిస్టు పార్టీలో వ్యక్తిగత నిర్ణయాలు ఉండవని తెలియనట్లు నాయకులపై వ్యక్తిగత విమర్శలకు దిగడం సరి కాదని పేర్కొన్నారు. సోమయ్య సస్పెండ్, బహిష్కరణ నిర్ణయాలు జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఉమ్మడి అభిప్రాయంతో జరిగిందని తెలిపారు. బహిష్కరణకు గురైన సోమయ్య ఆయనపై వచ్చిన విమర్శలకు సమాధానం చెప్పకుండా ఎదురు దాడి చేయడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. సిపిఎం అభివృద్ధి కోరుకోనే ఏ వ్యక్తి బహిరంగంగా సోషల్ మీడియాకు ఎక్కే ప్రయత్నం చేయబోరని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు, సానుభూతిపరులు సోమయ్య చర్యలను అసహ్యయించుకుంటున్నారని తెలిపారు. ప్రజలంతా ఈ అంశాలను గమనించాలని విజ్ఞప్తి చేశారు.

డైరీలు, విద్యాసామగ్రి అందజేత

భీమవరం టౌన్ :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మోడల్ స్కూల్స్ కార్పొరేట్ స్థాయికి దీటుగా ఉన్నాయని, సకల సౌకర్యాలతో విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడుతున్నాయని డాక్టర్ సులేమాన్ అన్నారు. స్థానిక 19వ వార్డులోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ మున్సిపల్ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు డైరీలు, విద్యాసామగ్రి, స్వీట్ల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరావతి నుంచి విచ్చేసిన డాక్టర్ సులేమాన్ (ఎకడమిక్ కన్సల్టెంట్ ఎపి స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైర్ ఎడ్యుకేషన్) మాట్లాడుతూ మోడల్ స్కూల్స్ విద్యాభివృద్ధికి ఎంతో తోడ్పడుతున్నాయన్నారు. ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పించిందని, విద్యార్థులు ప్రాథమిక స్థాయిలోనే లక్ష్యాలను ఏర్పరచుకోవాలని చెప్పారు. సెల్‌ఫోన్‌ను పరిమితంగా విద్యా విషయాల గురించి చూడాలన్నారు. రాష్ట్ర మైనారిటీ నాయకులు ఎం.ఎ.నౌషాద్ మాట్లాడుతూ ఎంఎకెఎ స్కూల్ ఆహ్లాదకరమైన వాతావరణం కలిగిన పాఠశాల అని, హెచ్ఎం షేక్ బాబాజీ సాహెబ్ పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం డాక్టర్ సులేమాన్ రూ.ఎనిమిది వేల విలువైన డైరీలు, విద్యాసామగ్రి విద్యార్థులకు అందించారు. మీరా అజీజ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ తరపున జరీనా బేగం, డాక్టర్ సులేమాన్ దంపతులు ఇంటర్ విద్యార్థినికి ఫీజు నిమిత్తం రూ.పది వేలు అందించారు.

లాటరీ ద్వారా 10 బార్ల కేటాయింపు

ప్రజాశక్తి - ఏలూరు

2025 - 28 సంవత్సర కాలానికి జనరల్ గీత కులాలకు రిజర్వ్ చేసిన మద్యం బార్లకు శనివారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ కె.వెట్రిసెల్వి లాటరీ తీసి పేర్లను ప్రకటించారు. ఏలూరు జిల్లాలో నూతన బార్ పాలసీ 2025- 28 భాగంగా ప్రభుత్వం కేటాయించిన ఓపెన్ కేటగిరీలో 18 బార్లు, రిజర్వ్ కేటగిరీ కింద గీత కులాలకు రెండు బార్లు మొత్తం 20 బార్లకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయగా, పది బార్లకు మాత్రమే నాలుగుకు మించి ఎక్కువ 52 దరఖాస్తులు వచ్చాయి. మిగిలిన బార్లకు ప్రభుత్వ మార్గదర్శ మేరకు దరఖాస్తులు ఎనిమిది ఓపెన్ క్యాటగిరి బార్లు, రిజర్వ్ కేటగిరి కింద గీత కులాలకు రెండు బార్లకు మొత్తం పది బార్లకు దరఖాస్తులు అందాయి. ఈ మేరకు సంబంధిత బార్ల కేటాయింపునకు కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆధ్వర్యంలో లాటరీ నిర్వహించి తద్వారా బార్లను కేటాయించారు. ఈ సందర్భంగా లాటరీ ద్వారా ప్రభుత్వానికి రూ.4.30 కోట్ల ఆదాయం సమకూరింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ బి.శ్రీలత, జిల్లా మద్య నిషేధ, అబ్కారి అధికారి ఎ.ఆవులయ్య, ఏలూరు ఎక్సైజ్ సిఐలు, ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెం, చింతలపూడి, కైకలూరు ఇఎస్‌టిఎఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐలు, బార్లకు దరఖాస్తు చేసిన 52 మంది అభ్యర్థులు హాజరయ్యారు.

13 బార్లకు దరఖాస్తులు నిల్

గీత కార్మికుల మూడు బార్లకు 38 దరఖాస్తులు

ప్రజాశక్తి - భీమవరం

నూతన మద్యం బార్ల పాలసీలో భాగంగా దరఖాస్తు చేసుకున్న బార్ల ఏర్పాటుకు స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ చదరవాడ నాగరాణి శనివారం లాటరీ తీసి బార్లు ఎంపిక చేశారు. జిల్లాలో 31 బార్లకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. కాని దరఖాస్తులు మాత్రం అరకొరగానే వచ్చాయి. జనరల్ కేటగిరీలో 28 బార్లకు 56 దరఖాస్తులు వచ్చాయి. జనరల్ కేటగిరీలో 15 బార్లకు మాత్రమే లాటరీ తీసేందుకు అర్హత ఉన్నట్లు గుర్తించారు. గీత కులాలకు కేటాయించిన మూడు బార్లకు మాత్రం పోటాపోటీగా దరఖాస్తులు చేసుకున్నారు. జిల్లాలో మూడు బార్లకు 38 దరఖాస్తులు వచ్చాయి. జనరల్, గీత కులాలకు రిజర్వ్ చేసిన బార్లకు కలెక్టర్ లాటరీ తీసి పేర్లను ప్రకటించారు. జనరల్ కేటగిరిలో 28 బార్లకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయగా 15 బార్లకు మాత్రమే 62 దరఖాస్తులు చేసుకున్నారు. 13 బార్లకు ఒక దరఖాస్తు కూడా వేయలేదు. జనరల్ కేటగిరీలోని 15 బార్లకు, గీత కులాలు, ఉప కులాలకు సంబంధించి మూడు బార్లకు లాటరీ నిర్వహించారు.

ప్రమాదస్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

బస్సు ఢీకొని భర్త మృతి

భార్యకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - భీమడోలు

బైక్‌ను బస్సు ఢీకొన్న ప్రమాదంలో భర్త మృతి చెందగా, భార్య తీవ్ర గాయాలపాలైంది. ఈ ఘటన గుండుగొలను- తాడేపల్లిగూడెం జాతీయ రహదారిపై శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భీమవరం జిల్లా ఉండి మండలం పాందువ్వ గ్రామానికి చెందిన కంచరపు నాగేశ్వరరావు తన భార్యతో కలిసి బైక్‌పై ద్వారకాతిరుమల దేవస్థానానికి బయలుదేరారు. భీమడోలు కనకదుర్గమ్మ ఆలయం వద్ద రోడ్డు దాటుతుండగా ప్రయివేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నాగేశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన ఆయన భార్యను ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

హోటల్‌లోకి దూసుకెళ్లిన లారీ

డ్రైవర్‌కు గాయాలు

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

మండలంలోని కొత్తపండువారిగూడెం సమీపంలోని జాతీయ రహదారి పక్కనే ఉన్న జీలుగుమిల్లి నుంచి జంగారెడ్డిగూడెం వైపునకు వెళ్తున్న లారీ హోటల్‌లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో హోటల్‌లో ఉన్న వ్యక్తులు పక్కకు వెళ్లడంతో పెను ప్రమాదం తప్పింది. క్షతగాత్రుడిని 108 అంబులెన్స్‌లో జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

ప్రమాదానికి గురైన లారీ

వరకట్న వేధింపులపై కేసు

ప్రజాశక్తి - ముదినేపల్లి

వరకట్న వేధింపులపై ముదినేపల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పెయ్యేరు గ్రామానికి పెందుర్తి మౌనికకు, ఎం.అనిల్‌కుమార్‌కు గతేడాది వివాహమైంది. వివాహ సమయంలో కట్న కానుకల కింద రూ.15 లక్షలు ఇచ్చారు. ఈ క్రమంలో తన భర్తకు అత్త, మరిది, తోటి కోడలు లేనిపోని చాడీలు చెబుతూ అదనంగా రూ.ఐదు లక్షల కట్నం తీసుకురమ్మని, శారీరకంగా, మానసికంగా వేధిస్తూ హింసిస్తున్నట్లు మౌనిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. భర్తతోపాటు లక్ష్మి, సునీల్ కుమార్, జ్యోతిర్మయిలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

తనిఖీలు చేస్తున్న వ్యవసాయాధికారి

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

మండల పరిధిలోని ఎరువుల దుకాణాల్లో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్‌కె.హబీబ్‌భాషా శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, ఎవరైనా యూరియా ఎరువులు కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం మార్కెట్ యార్డులో ఉన్న భూసార పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు.

అన్నదాతల సేవకు పాలకోడేరు సొసైటీ పునరాంకితం

1916లో ఆవిర్భావం.. 110 ఏళ్లుగా రైతాంగానికి విశేష సేవలు

వ్యవసాయం, ఆక్వా రంగ అభివృద్ధికి చేయూత

సేవా కార్యక్రమాల్లోనూ తనదైన శైలిలో ముందడుగు

4922 మంది సభ్యులు.. రూ.1.67 కోట్లు లాభాలు సొసైటీ సొంతం

సభ్యులకు ప్రతియేటా 16 శాతం డివిడెండ్ చెల్లింపు

పాలకోడేరు సొసైటీ ఛైర్మన్‌గా కొత్తపల్లి నాగరాజు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - భీమవరం

ఒక ఆలోచన వ్యవస్థకు రూపకల్పన చేసింది. ఒక సంకల్పం ఒకరికొకరికి సహాయ పడేలా చేసింది. 1916లో పునాదులు పడిన పాలకోడేరు సహకార సంఘం 110 ఏళ్లుగా అన్నదాత సేవకు పునరాంకితమైంది. ఎంతోమంది ఎన్నో రకాలుగా విశేషమైన సేవలు అందించి సొసైటీ అభివృద్ధికి బాటలు వేశారు. వ్యవసాయ, ఆక్వా రంగాల అభివృద్ధికి, రైతుల ఉన్నతికి తోడ్పడుతూ అందిస్తున్న సేవలు అమోఘం. రైతులకు స్వల్పకాలిక పంట రుణాలు, వ్యవసాయ అనుబంధ దీర్ఘకాలిక రుణాలు, బంగారు ఆభరణాలపై రుణాలు సైతం అందించి ఆర్థిక అవసరాల్లో అండగా నిలుస్తోంది. సొసైటీలో లాకర్ల సదుపాయం, సంపూర్ణ కంప్యూటరీకరణతో సేవలందిస్తోంది. సేవా కార్యక్రమాల్లో సైతం మేమున్నామంటూ ముందడుగు వేస్తుంది. 4922 మంది సభ్యులతో డిపాజిట్లు రూ.36 కోట్లు, రుణాలు రూ.33 కోట్లు, పెట్టుబడులు రూ.18 కోట్లు, ప్రతియేటా రూ.కోటీ 67 లక్షలు లాభాలతో సొసైటీ నడుస్తోంది. సంఘ సభ్యులకు 16 శాతం డివిడెండ్ చెల్లించడమే కాకుండా ఆడిటింగ్‌లో 'ఎ' గ్రేడ్ సాధించింది.

సహకార ఉద్యమ స్ఫూర్తి.. మాన్యుల సంకల్పం

ఒకరికొకరు సాయపడటమేకాక మానవ జీవన ప్రమాణాలను పెంపొందించుకోవాలనే ముఖ్యోద్దేశంతో కేవలం కొద్దిమంది రైతుల ఆలోచనతో ది.పాలకోడేరు విశాల సహకార సంఘం ఏర్పాటుకు బీజం పడింది. మద్రాస్ రాజధానిగా ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న కాలంలో భీమవరం తాలూకాలోని పాలకోడేరు, మోగల్లు, వేండ్ర, వేండ్ర అగ్రహారం, కొండేపూడి, గొల్లలకోడేరు, గరగపర్రు, కొవ్వాడ అన్నవరం, నరసింహపురం గ్రామాలకు చెందిన రైతులు అంతా కలిసి 1916 జనవరి 14న ఈ సంఘం నెలకొల్పారు. కీర్తిశేషులు గాదిరాజు వెంకట్రాజు తొలి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. అప్పటి నుంచి 1983 వరకు కృష్ణా జిల్లా సహకార బ్యాంకుకు అనుసంధానంగా పని చేసింది. తర్వాత పశ్చిమగోదావరి జిల్లా సహకార బ్యాంకుకు అనుసంధానంగా పని చేసింది. 1955లో సంఘానికి బదులుగా ది.పాలకోడేరు కోఆపరేటివ్ రూరల్ బ్యాంక్ లిమిటెడ్‌గా నామకరణం చేశారు. రిజర్వ్‌బ్యాంకు ఉత్తర్వుల మేరకు బ్యాంక్ అనే పదం వాడకూడదనే కారణంతో రూరల్ బ్యాంకును ది.పాలకోడేరు విశాల సహకార సంఘంగా రూపాంతరం చెందింది.

సొసైటీ అధ్యక్షులుగా ఎంతోమంది సేవలు

కీర్తిశేషులు కొత్తపల్లి లక్ష్మీపతిరాజు, కొత్తపల్లి వెంకట్రాజు 1932 అక్టోబర్ పదో తేదీ నుంచి 1967 మార్చి 13 వరకూ అధ్యక్షులుగా పని చేశారు. కీర్తిశేషులు గొట్టుముక్కల అప్పలరాజు 1967 మార్చి 30 నుంచి 1967 జూన్ 28 వరకూ, కీర్తిశేషులు కొత్తపల్లి సత్యసూర్యనారాయణరాజు 1967 జూన 29 నుంచి 1970 డిసెంబర్ 25 వరకూ, కీర్తిశేషులు గొట్టుముక్కల వెంకటకృష్ణంరాజు 1970 డిసెంబర్ 26 నుంచి 1977 డిసెంబర్ పదో తేదీ వరకూ, కీర్తిశేషులు కొత్తపల్లి చిట్టి వెంకట్రాజు 1980 అక్టోబర్ 20 నుంచి 1985 మే ఆరో తేదీ వరకూ, గాదిరాజు నాగేశ్వరరావు 1987 జూన్ తొమ్మిదో తేదీ నుంచి 1990 జులై ఒకటి వరకూ, మంతెన వెంకట సత్య బాపిరాజు 1992 జూన్ 27 నుంచి 1995 నవంబర్ 20 వరకూ, కొత్తపల్లి కాశీ విశ్వనాథరాజు 1995 జులై 29 నుంచి 2001 జులై 31 వరకూ, పెద్దిశెట్టి వెంకట సూర్యసుబ్రహ్మణ్యం 2001 ఆగస్టు ఆరో తేదీ నుంచి 2004 జులై 13 వరకూ, ఇందుకూరి బలరామకృష్ణరాజు 2005 అక్టోబర్ 23 నుండి 2007 అక్టోబర్ 27 వరకూ, కొత్తపల్లి సీతారామరాజు 2007 నవంబర్ 12 నుంచి 2008 డిసెంబర్ ఒకటో తేదీ వరకూ, కొత్తపల్లి నాగరాజు 2008 డిసెంబర్ రెండో తేదీ నుంచి 2013 జనవరి 19 వరకూ, కొత్తపల్లి కాశీవిశ్వనాథరాజు 2013 ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి, తర్వాత భూపతిరాజు సత్యనారాయణరాజు (చంటి రాజు) పని చేశారు. తర్వాత మళ్లీ కొత్తపల్లి కాశీ విశ్వనాథరాజు సుదీర్ఘ కాలంపాటు

సొసైటీలోని పలు విభాగాలు

అధ్యక్షులుగా పని చేశారు. దంతులూరి రామకృష్ణరాజు 1978 ఏప్రిల్ ఏడో తేదీ నుండి 1990 ఫిబ్రవరి 20 వరకూ ఛైర్మన్లుగా పని చేశారు. ఇ.భద్రాచార్యులు 1980 ఏప్రిల్ 20 నుండి 1980 అక్టోబర్ 24 వరకూ, దండు సత్యనారాయణరాజు 1980 అక్టోబర్ 24 నుండి 1981 అక్టోబర్ 29 వరకూ, వి.రామారావు 1985 మే ఆరో తేదీ నుంచి 1985 మే 24 వరకూ, పెన్మెత్స భీమరాజు 1985 మే 25 నుంచి 1987 మే 16 వరకూ, విఆర్‌కెఎస్‌వి.ప్రసాదరాజు 1990 జులై రెండో తేదీ నుంచి 1992 జనవరి 20 వరకూ, ఎస్‌వి.సోమరాజు 1995 ఫిబ్రవరి 21 నుంచి 1995 ఫిబ్రవరి 28 వరకూ, ఏటి విజయలక్ష్మి 2004 జులై 14 నుంచి 2005 మే ఒకటో తేదీ వరకూ, వి.వరదరాజు 2005 మే రెండో తేదీ నుంచి 2005 ఆగస్టు 11 వరకూ, జి.ఆంజనేయరాజు 2005 ఆగస్టు 12 నుంచి 2005 అక్టోబర్ 19 వరకూ సొసైటీ అధ్యక్ష ఎన్నికలకు మధ్యలో ఛైర్‌పర్సన్స్‌గా వ్యవహరించారు.

నాటి నుంచి నేటి వరకు ఏకగ్రీవ బాటలోనే పాలకవర్గాలు

పాలకోడేరు సొసైటీ ప్రస్థానం ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు సొసైటీ పాలకవర్గాలు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం విశేషం. 1916లో సంఘం ఏర్పాటు నుంచి 2025 వరకు అంటే సుమారు 110 ఏళ్ల పాటు ఎటువంటి ఎన్నికలూ జరగలేదు. సంఘ సభ్యులంతా సమన్వయంతో నిర్ణయం తీసుకుని పాలకవర్గాలు ఏర్పాటు చేస్తున్నారు. సంఘం అభివృద్ధి తప్ప రెండో ఆలోచన లేకుండా పాలకవర్గాలు చేస్తున్న కృషి ఎనలేనిది. సొసైటీని అంచెలంచెలుగా అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర పోషించారు. సంఘం అధ్యక్షులతో పాలకవర్గ సభ్యులు సంఘ అభివృద్ధికి, రైతుల ఉన్నతికి పోటాపోటీగా పని చేస్తూ విశేషమైన సేవలందించిన ఘనత ఉంది. 2006లో ఎన్‌సిడిసి న్యూఢిల్లీ వారు రాష్ట్రంలో పరపేతర విభాగంలో ఉత్తమ సంఘం అవార్డుకు ఈ సొసైటీని ఎంపిక చేయడం విశేషం. జిల్లా సహకార బ్యాంకు నుంచి అనేకసార్లు ప్రశంసాపత్రాలు సొసైటీ పొందిందంటే వారి కృషి ఎంతో ఉంది.

అభివృద్ధి బాటలో సొసైటీ... రైతులకు విస్తృత సేవలు

పాలకోడేరు సొసైటీ నాటి నుంచి నేటి వరకు అభివృద్ధి బాటలో నడుస్తోంది. రైతుల అభివృద్ధే లక్ష్యంగా సొసైటీ నిరంతరం సేవలందిస్తూ ముందుకు సాగుతోంది. సొసైటీలో 4,923 మంది సభ్యులు ఉన్నారు. వీరిలో సుమారు 2800 మందికి రుణాలు అందిస్తున్నారు. సభ్యులకు డిసిసిబి ఇతరాల నుండి సుమారు రూ.కోటీ 50 లక్షలు షేర్ ధనం చెల్లిస్తున్నారు. రూ.33 కోట్లు రుణాలు, డిపాజిట్లు రూ.36 కోట్లు, పెట్టుబడులు రూ.18 కోట్లతో సొసైటీ ముందుకు సాగుతోంది. ముఖ్యంగా ప్రతియేటా సభ్యులకు 16 శాతం డివిడెండ్ చెల్లిస్తున్నారు. ప్రతియేటా రూ.కోటీ 67 లక్షలు లాభంతో సొసైటీ ప్రగతిపథంలో సాగుతోంది. సొసైటీ స్థాపించిన నాటి నుంచి లాభాలు పొందుతూ ఆడిటింగ్‌లో 'ఎ' గ్రేడ్ సాధించి ముందుకు సాగుతోంది. రైతులకు స్వల్పకాలిక పంట రుణాలు, వ్యవసాయ అనుబంధ దీర్ఘకాలిక రుణాలు అందిస్తున్నారు. ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు, ఆక్వా మందులు అందిస్తున్నారు. డిపాజిట్లు సేకరించడంతోపాటు బంగారు ఆభరణాలపై అన్ని రోజుల్లోనూ రుణాలిస్తున్నారు. ముఖ్యంగా రైతు కూలీలకు జామీనుపై రుణాలిస్తున్నారు. ఆక్వా రైతులకు సాగుకు అవసరమైన రొయ్యల మేతలు, మందులు సరఫరా చేస్తున్నారు. అలాగే సొసైటీలో లాకర్ల సదుపాయం కూడా ఉంది. సభ్యుల అన్ని ఖాతాలు కంప్యూటరీకరణ చేశారు. పాలకోడేరు, గరగపర్రు, మోగల్లు, వేండ్ర గ్రామాల్లో గొడౌన్లు ఏర్పాటు చేసి రైతులకు సేవలందిస్తున్నారు.

సేవా కార్యక్రమాల్లోనూ సహకార సంఘం

వ్యవసాయ రంగం, ఆక్వా రంగానికి తోడ్పాటు అందించడమే కాకుండా రైతుల అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న పాలకోడేరు సహకార సంఘం సేవా కార్యక్రమాల్లోను సహకారంగా నిలుస్తోంది. సంఘం పరిధిలో ఉన్న అన్ని గ్రామాలకూ ఏ అవసరమొచ్చినా సొసైటీ నుంచి సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతోంది. వ్యవసాయ రైతులకు ప్రతియేటా సామూహిక ఎలుకల నిర్మూలనకు కావాల్సిన నూకలు, నూనె వంటి ముడి సరుకులు అందిస్తున్నారు. అప్పట్లో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశంతో గ్రామ పంచాయతీలకు రిక్షాలు అందించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో పాలకోడేరు గ్రామంలో కోఆపరేటివ్ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసి విద్యను అందిస్తున్నారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి, కంప్యూటర్ ల్యాబ్, మౌలిక వసతులు, తాగునీరు సౌకర్యాలు వంటివి కల్పించారు. గతంలో మోగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.50 వేలతో బెంచీలు ఏర్పాటు చేశారు. పాలకోడేరు చెరువు వద్ద పశువుల అవసరార్థం రూ.లక్షా 7,500తో కాంక్రీట్ రేవు నిర్మించారు. ఇవే కాకుండా సొసైటీ సహకారంతో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలందించడమే కాకుండా అవసరమైన వారికి వివిధ చికిత్సలు కూడా చేయించి వారి జీవితాల్లో వెలుగులు నింపారు.

నేడు కొత్తపల్లి నాగరాజు అభినందన సభ

పాలకోడేరు సొసైటీ ఆవరణలో ఏర్పాట్లు పూర్తి

విచ్చేయనున్న కేంద్ర మంత్రి శ్రీనివాస్‌వర్మ, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, జిల్లా మంత్రులు, ఎంఎల్‌ఎలు

సొసైటీ సాధించిన పతకాలు, షీల్డులు, ప్రశంసాపత్రాలు

ప్రజాశక్తి - భీమవరం

పాలకోడేరు సొసైటీ ఛైర్మన్ కొత్తపల్లి నాగరాజు అభినందన సభ అతిరథ మహారథుల సమక్షంలో ఆయన స్వగ్రామమైన పాలకోడేరులో ఆదివారం నిర్వహించనున్నారు. డిప్యూటీ స్పీకర్, ఉండి ఎంఎల్‌ఎ కనుమూరి రఘురామకృష్ణరాజు ఆశీస్సులతో నాగరాజు సొసైటీ ఛైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో నిర్వహించబోయే అభినందన సభకు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణరాజుతోపాటు జిల్లాకు చెందిన మంత్రులు, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, కూటమి ప్రభుత్వ ముఖ్య నేతలు హాజరు కానున్నారు. దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లనూ పూర్తి చేశారు. వ్యవసాయ సహకార సంఘాల (సొసైటీలు)కు ఇటీవల కూటమి ప్రభుత్వం త్రిసభ్య కమిటీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. గత వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టాక అప్పటి పాలకవర్గాలను రద్దు చేసి త్రిసభ్య కమిటీలను నియమించింది. ఇవి ఐదేళ్లపాటు కొనసాగాయి. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత వైసిపి నియమించిన త్రిసభ్య కమిటీలను రద్దు చేసింది. అయితే తర్వాత కూటమి ప్రభుత్వం ఎన్నికలు నిర్వహిస్తుందని అంతా భావించారు. అయితే ఏడాది పూర్తయినా ఎన్నికలకు వెళ్లకుండా త్రిసభ్య కమిటీలను మళ్లీ తెరపైకి తీసుకొచ్చింది. దీనిలో భాగంగా పాలకోడేరు మండలంలోని నాలుగు వ్యవసాయ సహకార సంఘాలకు కమిటీలను నియమించింది. దీనిలో భాగంగా పాలకోడేరు సొసైటీ ఛైర్మన్‌గా కొత్తపల్లి నాగరాజు, సభ్యులుగా యర్రా అప్పారావు, పాలా నాగ గంగాధరరావులను నియమించింది. ఈ నేపథ్యంలో పాలకోడేరు సొసైటీ ఆవరణలో అభినందన సభ నిర్వహించనున్నారు. కొత్తపల్లి నాగరాజు గతంలో 2008 నుండి 2013 వరకు అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వర్తించారు. మళ్లీ మరోసారి సొసైటీ ఛైర్మన్‌గా నియమితులయ్యారు. ముఖ్యంగా కొత్తపల్లి నాగరాజు ఉండి నియోజకవర్గ రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తున్నారు. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ టిడిపి సిద్ధాంతాలకు అనుగుణంగా పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. కూటమి నేతలను సమన్వయపర్చడంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కొత్తపల్లి నాగరాజు అటు పార్టీ అభివృద్ధి, ఇటు నియోజకవర్గ అభివృద్ధిలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకుని ముందుకు సాగుతున్నారు.

కొత్తపల్లి వంశీయుల సారథ్యం 60 ఏళ్లు

సొసైటీ అభివృద్ధిలో అగ్రభాగం వారి సొంతం

పాలకోడేరు సొసైటీ ఛైర్మన్‌గా కొత్తపల్లి నాగరాజు రెండోసారి బాధ్యతలు స్వీకరణ

ఇప్పటి వరకూ పనిచేసిన ఛైర్మన్లు

ప్రజాశక్తి - భీమవరం

పాలకోడేరు సొసైటీ అభివృద్ధిలో అగ్రభాగం కొత్తపల్లి వంశీయులదే. సొసైటీ 110 ఏళ్ల ప్రస్థానంలో 60 ఏళ్లకుపైగా కొత్తపల్లి వంశీయులే సొసైటీకి సారథ్యం వహించారు. సొసైటీని అభివృద్ధి చేయడంలో, రైతులకు వెన్నుదన్నుగా నిలవడంలో కొత్తపల్లి వంశీయుల కృషి ఎనలేనిది. పాలనాపరమైన అంశాల్లో కొత్తపల్లి వంశీయులు ముందుండి నిర్ణయాలు తీసుకోవడంతోపాటు పాలకోడేరు చుట్టుపక్కల ప్రాంతాల్లో సొసైటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు, ప్రజలకు అవసరమైన వసతులు, గ్రామీణ ప్రజలకు విద్య, వైద్యం అందించి అందరి మన్ననలు పొందారు. రూరల్ బ్యాంకును ది.పాలకోడేరు విశాల సహకార సంఘంగా పేరు మార్చిన తర్వాత కీర్తిశేషులు కొత్తపల్లి లక్ష్మీపతిరాజు అధ్యక్షులుగా పని చేశారు. తర్వాత కొత్తపల్లి వెంకట్రాజు 35 ఏళ్లపాటు అధ్యక్షులుగా పని చేశారు. అలాగే కీర్తిశేషులు కొత్తపల్లి సూర్యనారాయణరాజు మూడేళ్లు, కీర్తిశేషులు కొత్తపల్లి చిట్టి వెంకట్రాజు ఐదేళ్లు, కొత్తపల్లి కాశీవిశ్వనాథరాజు ఆరేళ్లు, కొత్తపల్లి సీతారామరాజు ఒక ఏడాది, కొత్తపల్లి నాగరాజు ఐదేళ్లు, కొత్తపల్లి కాశీ విశ్వనాథరాజు రెండు పర్యాయాలుగా ఎనిమిదేళ్లు అధ్యక్షులుగా పని చేశారు. 1916లో సొసైటీ ఏర్పాటు నాటి నుంచి 26 మంది అధ్యక్షులుగా పని చేయగా వీరిలో తొమ్మిది మంది కొత్తపల్లి కుటుంబానికి చెందిన వారే. దీనిలో మూడు పర్యాయాలు కొత్తపల్లి కాశీవిశ్వనాథరాజు అధ్యక్షులుగా పని చేశారు. కొత్తపల్లి నాగరాజు 2008 నుండి 2013 వరకు పని చేశారు. ప్రస్తుతం సొసైటీ ఛైర్మన్‌గా కొత్తపల్లి నాగరాజు నియమితులయ్యారు.

మాతా శిశు మరణాలు సంభవిస్తే చర్యలు : కలెక్టర్

భీమవరం:జిల్లాలో మాతాశిశుమరణాలు సంభవిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హెచ్చరించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన మాతాశిశు మరణాలపై సంబంధిత కమిటీ సభ్యులు, బాధిత కుటుంబాల సమక్షంలో వైద్య సిబ్బందితో సమీక్షించారు. ఏ తల్లి కూడా బిడ్డకు జన్మనిచ్చి చనిపోకూడదని, జన్మించిన ప్రతి బిడ్డా ఆరోగ్యవంతంగా పెరిగేందుకు వైద్యుల కృషి అవసరమని కలెక్టర్ అన్నారు.

ఐదేళ్లలో ఒక ట్రాక్టర్, ఒక టార్పాలిన్ ఇవ్వలేదు

వల్లూరు సొసైటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో ఎంఎల్‌ఎ పితాని



వల్లూరులో త్రిసభ్య కమిటీ సభ్యులతో ఎంఎల్‌ఎ పితాని

ప్రజాశక్తి - ఆచంట

గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం రైతుకు ఒక ట్రాక్టర్‌గాని, ఒక టార్పాలిన్‌గాని పంపిణీ చేయలేదని ఆచంట ఎంఎల్‌ఎ పితాని సత్యనారాయణ ఆరోపించారు. శనివారం వల్లూరు సొసైటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం అట్టహాసంగా జరిగింది. అధ్యక్షునిగా జనసేన పార్టీకి చెందిన తోట ఆదినారాయణ (తాతాజీ), సభ్యులుగా గుబ్బల పాపారావు, జల్లి నాగరాజు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ పితాని సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేశామన్నారు. నీటి సంఘాల ఎన్నికలు జరిపించి కాల్వలను ఆధునికీకరించామని చెప్పారు. తల్లికి వందనం కింద ఎంతమంది విద్యార్థులు చదువుకుంటే అంతమందికి పథకం వర్తింపజేశామని, పింఛన్లు పెంచామని, మహిళలకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో సొసైటీల్లో నిధుల గోల్‌మాల్ జరిగిందని, దీనిపై అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గాన్ని కూటమి నాయకులు ఘనంగా సత్కరించారు. ముందుగా వల్లూరు గ్రామ సచివాలయం-2ను ఎంఎల్‌ఎ పితాని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి నేలపూడి బేబీరామ్మోహన్‌రావు, జెడ్‌పిటిసి సభ్యుడు ఉప్పలపాటి సురేష్‌బాబు, ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి, టిడిపి మండలాధ్యక్షుడు చిలుకూరి సీతారాం, మాజీ అధ్యక్షుడు కేతా మీరయ్య, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎం.ఎం.రెహమాన్, సొసైటీ కార్యదర్శి ఏడిద కృష్ణ, వైస్ ఎంపిపి తాళం శ్రీనివాస్, జనసేన నేతలు చిట్టూరి శ్రీనివాసు, కడిమి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సొసైటీల త్రిసభ్య కమిటీలు ఎంపిక

ప్రజాశక్తి - టి.నరసాపురం

మండలంలోని మక్కినవారిగూడెం, టి.నరసాపురం సొసైటీల త్రిసభ్య కమిటీ ఛైర్‌పర్సన్లుగా ఆచంట సూర్యనారాయణ, జోనుబోయిన సోంబాబులు ఎంపికయ్యారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో భాగంగా మండలంలోని ఐదు సొసైటీల్లో మూడు సొసైటీల ఛైర్మన్లను ప్రకటించగా మక్కినవారిగూడెం, టి.నరసాపురం సొసైటీల కమిటీలు ప్రకటించలేదు. అయితే మరోసారి శనివారం అధికారులు ప్రకటించిన కమిటీల్లో మక్కినవారిగూడెం సొసైటీ త్రిసభ్య కమిటీ ఛైర్ పర్సన్‌గా ఆచంట సూర్యనారాయణ, పర్సన్లుగా నరదల సత్యనారాయణ, దాసరి వెంకటలక్ష్మి, టి.నరసాపురం సొసైటీ త్రిసభ్య కమిటీ ఛైర్ పర్సన్‌గా జోనుబోయిన సోంబాబు, పర్సన్లుగా మోదుగు వెంకట రామారావు, వుయ్యూరి నాగమైల ఎంపికయ్యారు. దీంతో మండలంలో ఐదు సొసైటీలకు త్రిసభ్య కమిటీల ఎంపిక పూర్తయింది.

జిల్లా అభివృద్ధికి సమిష్టి కృషి చేయాలి

ప్రజాశక్తి - భీమవరం టౌన్

జిల్లా సుస్థిర అభివృద్ధి లక్ష్య సాధనకు సంబంధిత శాఖలు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. శనివారం భీమవరం ఎంపిడిఒ కార్యాలయంలో జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో 'పంచాయతీ అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్ వెర్షన్ 2.0పై (పిఎఐ 2.0) నిర్వహించిన ఒక రోజు వర్క్‌షాప్'నకు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సూపర్ పవర్‌గా ఎదగాలంటే లక్ష్యాలను సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లక్ష్య సాధనకు సంబంధిత శాఖల భాగస్వామ్యం ఉండాలని సూచించారు. ఈ సూచిక గ్రామీణ భారతదేశ అవసరాలకు అనుగుణంగా ఉంటుందన్నారు. వర్క్ షాప్‌లో జిల్లా పంచాయతీ అధికారి రామనాథ్ రెడ్డి, డ్వామా పీడీ కెసిహెచ్ అప్పారావు, హౌసింగ్ పీడీ జి.పిచ్చయ్య, ఐసిడిఎస్ పీడీ డి.శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

చలో విజయవాడకు ఫ్యాప్టో మద్దతు

భీమవరం : సిపిఎస్ రద్దు కోరుతూ ఎపి సిపిఎస్ఇఎ ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఒకటో తేదీన తలపెట్టిన చలో విజయవాడకు జిల్లా ఫ్యాప్టో మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఫ్యాప్టో ఛైర్మన్ పిఎస్.విజయరామరాజు, సెక్రటరీ జనరల్ జి.ప్రకాశం శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సామాజిక భద్రత లేని సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానం అమలుకు రోడ్డు మ్యాప్ ప్రకటించాలని కోరుతూ సెప్టెంబర్ 1వ తేదీన చలో విజయవాడ కార్యక్రమానికి ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య సంపూర్ణ మద్దతు తెలియజేస్తోందని తెలిపారు. జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయ మిత్రులందరూ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

అభివృద్ధి పనులకు జనం జేజేలు: పితాని

పెనుమంట్ర: కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు జనం జేజేలు పలుకుతున్నారని ఆచంట ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ అన్నారు. శనివారం మండలంలోని నెగ్గిపూడి, వనంపల్లి, మార్టేరు గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ముందు నెగ్గిపూడి శివాలయం వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫారం, తర్వాత నెగ్గిపూడి శివారు వనంపల్లిలో రోడ్డు, డ్రెయినేజీ, అనంతరం మార్టేరు గ్రామం చినపేటలో రోడ్డు, డ్రెయినేజీ, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఎంఎల్ఎ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్ని హామీలు నెరవేర్చుతూ, ప్రజల ఆకాంక్షలకు అనువుగా పని చేస్తోందన్నారు. పెనుగొండ ఎఎంసి ఛైర్మన్ బడేటి బ్రహ్మాజీ, కూటమి నాయకులు వెలగల బుల్లి రామిరెడ్డి, గూడూరి మురళీ మోహన్ పాల్గొన్నారు.

దాట్ల శ్రీదేవి ట్రస్ట్ సేవలు అభినందనీయం

కాళ్ల: దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు దాట్ల వెంకటరామరాజు కాళ్లకూరులో స్వచ్ఛందంగా అభివృద్ధి పనులు చేయడంతో పాటు అన్న సమారాధనలు నిర్వహించడం అభినందనీయమని పలువురు వక్తలు మాట్లాడారు. కాళ్లకూరులోని సగర్ల పేటలో వినాయక చవితి సందర్భంగా దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ ఆర్థిక సహకారంతో అఖండ అన్న సమారాధన శనివారం నిర్వహించారు. శనివారం కావడంతో వేల మంది యాత్రికులు అన్న సమారాధనకు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఆరేటి వెంకట రత్న ప్రసాద్, మాజీ ఎంపీపీ వేగేశ్న వెంకట గోపాలకృష్ణరాజు, ఆకివీడు డిసి ఛైర్మన్ గోకరాజు శివరామరాజు, అడ్డాల నాగరాజు, సాదు శ్రీను, పచ్చిగోళ్ల సీతారామయ్య పాల్గొన్నారు.

స్మార్ట్ కార్డుల్లో మార్పులుంటే సచివాలయాన్ని సంప్రదించండి

ఉండి: రాష్ట్ర ప్రభుత్వం తెల్లరేషన్ కార్డు స్థానంలో నూతనంగా తీసుకొచ్చిన క్యూఆర్ స్మార్ట్ కార్డుల్లో మార్పులు, చేర్పులు ఉంటే సచివాలయంలో ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలని మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రేవు కార్తీక్ సూచించారు. శనివారం మహదేవపట్నంలోని గాదిరాజు రామాంజనేయ రాజు రేషన్‌షాప్‌లో స్మార్ట్ కార్డుల పంపిణీలో రేవు కార్తీక్ పాల్గొని లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విఆర్ఒ ఎస్.చిన్నారావు, విఆర్ఎ.గణేష్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

నరసాపురంలో...

ప్రజాశక్తి - నరసాపురం

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, నేరం రుజువైతే వివాహం చేసిన వారికీ, ఇరుపక్షాల తల్లిదండ్రులకు జరిమానాతో పాటు, జైల్ శిక్ష విధిస్తారని నరసాపురం సీనియర్ సివిల్ జడ్జి జి.గంగరాజు తెలిపారు. శనివారం కొప్పర్రు గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచి వరలక్ష్మి అధ్యక్షత వహించగా నరసాపురం సీనియర్ సివిల్ జడ్జి జి.గంగరాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలతో రోజూ కొంత సమయం గడపకపోతే, ఆ పిల్లలు ఒంటరిగా ఉంటూ, చరవాణికి బానిసలై మానసిక స్థితిని కోల్పోతున్నారని తెలిపారు. డాక్టర్ జెరూష_మాట్లాడుతూ బాల్యంలో వివాహం చేయడం వల్ల ఎనీమియాతో బాధపడుతుంటారని తెలిపారు. జిల్లా, మండల స్థాయిలో బాల్య వివాహాల నిర్మూలనకు కమిటీలు ఏర్పాటు చేశారని సిడిపిఒ ఊర్మిళ తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు ఆర్.వరలక్ష్మి, ఎస్.రాజ్యలక్ష్మి, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వి.నాగేశ్వరరావు, సీనియర్ న్యాయవాది ఐ.జాన్ కెనడీ, రూరల్ సిఐ జి.దుర్గా ప్రసాద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : న్యాయ సేవా సహాయ కేంద్రాన్ని స్థానిక రెవెన్యూ డివిజన్ ఆఫీసులో మండల లీగల్ సర్వీసెస్ ఛైర్మన్, 11వ అదనపు జిల్లా జడ్జి షేక్ సికిందర్ భాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ న్యాయ సేవ సహాయ కేంద్రానికి పి.ప్రవీణ్ ప్రకాష్ న్యాయవాదిగా, ఎస్.చక్రధర్‌ను పారా లీగల్ వాలంటీర్‌గా నియమించారు. ప్రతి శనివారమూ వీరు ఆర్‌డిఒ ఆఫీసులో అందుబాటులో ఉంటారని తెలిపారు. బాల్య వివాహాలు, చిన్న వయస్సులో గర్భం దాల్చడం వల్ల వచ్చే ఇబ్బందుల గురించి వివరించారు. ఆర్‌డిఒ ఖతిబ్ కౌసర్‌బానో, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్

తాడేపల్లిగూడెంలో...

శిరిగినీడి విజయకృష్ణ, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కుసులూరి శివరాలు కృష్ణ, సిఐ బి.ఆది ప్రసాద్ పాల్గొన్నారు. అలాగే స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో 10వ తరగతి పిల్లలకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి కె.మాధవి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.విజయకృష్ణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విశాలి, హైస్కూల్ హెచ్‌ఎం పాల్గొన్నారు.

భీమవరం టౌన్ : బాల్య వివాహం జరుగుతున్నట్టు దృష్టికి వస్తే సంబంధిత పోలీసులకు గానీ, న్యాయ సేవా సంస్థకు గానీ, శిశు సంక్షేమ సంస్థకు గానీ, అధికారులకు గానీ తెలియపరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటారని పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి డాక్టర్ బి.లక్ష్మీనారాయణ అన్నారు. ఈ నెల 24 నుండి 30 వరకూ నిర్వహిస్తున్న మాసివ్ అవేరినెస్ క్యాంపయిన్‌లో ముగింపు రోజైన శనివారం స్థానిక గవర్నమెంట్ ఏరియా ఆసుపత్రిలో న్యాయమూర్తి లక్ష్మీ నారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బాల్య వివాహాలే కాకుండా బాల్యంలోనే గర్భధారణ చేస్తున్నారని, శారీరక, మానసిక పరిపక్వత లేకుండా గర్భం దాలిస్తే తల్లికి, బిడ్డకు అనారోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.సురేష్‌బాబు, 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పి.హనీష, 2వ అదనపు జుడీషియల్ మొదటి తరగతి మేజిస్ట్రేట్ ఎన్.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మాకు న్యాయం చేయండి

మా కుమార్తెను హత్య చేసినవారిపై చర్యలు తీసుకోవాలి

మృతురాలి తల్లిదండ్రుల ఆందోళన



ఆందోళనలో మృతురాలి తల్లిదండ్రులు

ప్రజాశక్తి - పెనుగొండ రూరల్

మా కుమార్తెను హత్య చేసిన ఆమె అత్తింటివారిపై చర్యలు తీసుకోవాలని, హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని మృతురాలి తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ మేరకు శనివారం వారు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా మృతురాలి తల్లిదండ్రులు పెనుగొండ గ్రామానికి చెందిన పూతినీడి గంగాధర్, విశాలక్ష్మి మాట్లాడుతూ మా కుమార్తె హేమను నాలుగేళ్ల క్రితం దొంగరాయిపాలెం గ్రామానికి చెందిన కోన నాగేంద్రకు ఇచ్చి వివాహం చేశామని, సంతానం కలగకపోవడంతో భర్త నాగేంద్రతో పాటు అతని తల్లిదండ్రులు వెంకటేశ్వరరావు, అన్నపూర్ణ మా కుమార్తె హేమను మానసికంగా బాధ పెట్టారని చెప్పారు. మా కుమార్తెను వారే హత్య చేసి ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరిస్తున్నారన్నారు. పోలీసులు హత్య కేసుగా విచారణ చేపట్టి, న్యాయం చేయాలని కోరుతున్నారు. దీనిపై ఎస్ఐ కె.గంగాధర్ మాట్లాడుతూ అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశామని, పోస్టుమార్టం రిపోర్ట్ వచ్చిన అనంతరం దాని ఆధారంగా విచారణ చేపడతామని తెలిపారు.

రేపు భీమవరంలో సోషలిజం విశిష్టతపై సెమినార్

(మొదటి పేజీ నుంచి)

తెలిపారు. నిరుద్యోగం, పేదరికం, ఆరోగ్యం, ఆర్థిక అసమానతలు పెరిగిపోయాయని పేర్కొన్నారు. విద్య, వైద్యం అందని ద్రాక్షలా పెట్టుబడిదారీ దేశాల్లో ఉందని తెలిపారు. దీనికి భిన్నంగా సోషలిస్టు దేశాల్లో అమలవుతుందని పేర్కొన్నారు. ట్రంప్ సుంకాలకు పెట్టుబడిదారీ దేశాలు లొంగిపోతుంటే సోషలిస్టు దేశాలు ఎదురు తిరిగి ట్రంప్ లొంగిపోయేలా చేస్తున్నాయని తెలిపారు. ప్రస్తుత ప్రపంచ దేశ పరిణామాల నేపథ్యంలో సోషలిజం విశిష్టత పెరుగుతున్న నేపథ్యంలో ఈ సెమినార్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సెమినార్‌లో బివి.రాఘవులుతోపాటు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం, రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సెమినార్‌కు విద్యార్థి, యువజనులు, మహిళలు, కార్మిక, కర్షక, విద్యావేత్తలు, మేధావులు, అడ్వకేట్లు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

ఉగ్ర గోదావరి

(మొదటి పేజీ నుంచి)

శుక్రవారం 42.2 అడుగులు ఉన్న గోదావరి వరద క్రమంగా పెరుగుతూ శనివారానికి 47.6 అడుగులకు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరికను దాటి రెండో ప్రమాద హెచ్చరికకు చేరువలో ఉంది. గోదావరి వరద పెరుగుతుండడంతో అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. గోదావరి వరద పెరిగితే వెంకటాపురం బీసీ కాలనీ, వెంకటాపురం ఎస్‌సి కాలనీ, సీతారామ నగరం, శ్రీధర, బూర్గంపాడు వేలేరు మధ్య ప్రధాన రహదారుల పైకి వరద నీరు చేరుతోంది. దీంతో 10 గ్రామాలకు రాకపోకలు స్తంభిస్తాయి. అలాగే కుక్కునూరు నుంచి భద్రాచలానికి రాకపోకలు నిలిచే ప్రమాదం ఉంది. వరద పెరుగుతుండడంతో ముంపు మండలాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

వేలేరుపాడు రూరల్ : గోదావరి వరద గ్రామాలను చుట్టుముట్టి ముంపు ప్రాంత ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. వారం రోజుల క్రితం వచ్చిన వరద తగ్గిపోయిందని కొంత ఊపిరి పీల్చుకున్నా అల్పపీడన ప్రభావంతో ఎగువున కురిసిన వర్షాలకు గాను గ్రామాలను చుట్టుముట్టడంతో స్థానికులు నానా అవస్థలు పడుతున్నారు. శనివారానికి భద్రాచలం వద్ద నీటిమట్టం పెరగడంతో రెండో ప్రమాద హెచ్చరిక దగ్గరలో ఉంది. నాల్లవరం రహదారి వద్ద రోడ్డు పక్కన ఉన్న షాపులోకి నీరు చేరడంతో వారు సామగ్రిని మేరక ప్రాంతంలోకి చేర వేసుకున్నారు. వరద ప్రభావంతో వేలేరుపాడు నుంచి రుద్రంకోట వెళ్లే రహదారి, వసంతవాడ మీదుగా వెళ్లే రహదారి కూడా నీట మునగడంతో ఆయా గ్రామాల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే కోయిదా వెళ్లే మార్గంలో నాళ్లవరం దగ్గర రహదారులు నీట మునగడంతో కొత్తూరు, బోళ్లపల్లి, చిగురు మామిడి, ఎద్దు వాగు కాజ్‌వే మునగడంతో సుమారు 20 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

ఆచంట: వశిష్ట గోదావరి వరద క్రమంగా పెరుగుతోంది. దీంతో లంక గ్రామాల ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ధవళేశ్వరం బ్యారేజీ నుంచి పెద్దఎత్తున వరద నీటిని దిగువకు విడుదల చేస్తుండడంతో వశిష్ట గోదావరిలో వరద ఉధృతి పెరిగింది. శనివారం మధ్యాహ్నానికి కోడేరు వద్ద రెండు అడుగుల మేర నీటిమట్టం పెరిగింది. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వారం రోజుల నుంచి లంక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రస్తుతం వీరికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. వరద ఉధృతి ఇదేవిధంగా కొనసాగితే ఆదివారం మధ్యాహ్నం నాటికి లంక గ్రామాలు ముంపు బారిన పడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. కరుగోరుమిల్లి వద్ద పుష్కరఘాట్ పూర్తిగా నీట మునిగింది. తహాశీల్దార్ జి.కనకరాజు వరద పరిస్థితిని సమీక్షించారు.

పెనుగొండ రూరల్: సిద్ధాంతం వద్ద వశిష్ట గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతుండటంతో లంక గ్రామాల ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. వెనువెంటనే వరదలు వస్తుండటంతో లంకల్లోని పంటలను తరలించే అవకాశం లేకుండాపోయిందని రైతులు వాపోతున్నారు.

లంక గ్రామాల్లో అలజడి

యలమంచిలి : ఎగువ ప్రాంతాల నుండి వస్తున్న వరద నీటి ప్రవాహంతో గోదావరి పరవళ్లు తొక్కుతోంది. కనకాయలంక గ్రామస్తులకు ప్రధాన మార్గమైన కాజ్‌వే మరలా వరద నీటిలో చిక్కుకోవడంతో ఆ గ్రామం నుండి బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైపు ఉన్న రాజోలు, అమలాపురం, జగ్గన్నపేట, గన్నవరం తదితర ప్రాంతాలకు చదువు నిమిత్తం వెళ్లే విద్యార్థులు ప్రమాదకరంగా పడవల్లో కళాశాలలు, పాఠశాలకు వెళ్లి రావడానికి విద్యార్థులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. గోదావరి పెరుగుదల ఇదే విధంగా కొనసాగితే మిగతా లంక గ్రామాలైన పెదలంక, బాడవ, యలమంచిలి, యలమంచిలిలంక, లక్ష్మీపాలెం, గంగడపాలెం, అబ్బిరాజుపాలెం, దొడ్డిపట్ల, బూరుగుపల్లి, కంచుస్థంభం పాలెం, తదితర గ్రామాలు వరద నీటితో మునిగే ప్రమాదం పొంచి ఉండడంతో ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : తహాశీల్దార్

గోదావరి వరద పెరుగుతున్న నేపథ్యంలో లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహాశీల్దార్ గ్రంధి పవన్‌కుమార్ ప్రజలకు సూచించారు. శనివారం ఆయన కనకాయలంక, పెదలంక గ్రామంలో పర్యటించి వరద పరిస్థితిపై కిందిస్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశాల మేరకు కనకాయలంక గ్రామంలో ప్రజల ప్రయాణాలకు ఎటువంటి ఆటంకం లేకుండా నాలుగు మర బోట్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

పశుగ్రాసానికి తీవ్ర కొరత

వరుసగా వరదలు సంభవిస్తున్న నేపథ్యంలో లంక గ్రామాల్లో పశు గ్రాసం మొత్తం బురదమయం కావడంతో పశువులకు పచ్చ గడ్డి దొరకడం గగనంగా మారింది. దీంతో ఆయా గ్రామాల పాడి రైతులు పశువులకు సరైన దానా పెట్టలేని దీన స్థితిని అనుభవిస్తున్నారు. ఇప్పటికైనా లంక గ్రామాల పాడి రైతులకు ప్రభుత్వం తరుపున రైతులందరికీ దానాను పంపిణీ చేయాలని ఆయా గ్రామస్తులకు కోరుతున్నారు.

ఎంసిలోనే కలెక్టరేట్ నిర్మించాలి

అఖిలపక్షం డిమాండ్

ప్రజాశక్తి - భీమవరం టౌన్

గత ప్రభుత్వ హయాంలో కేటాయించిన పట్టణంలోని అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ప్రాంగణంలోనే కలెక్టరేట్ నిర్మించాలని అఖిలపక్ష సమావేశం డిమాండ్ చేసింది. స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో శనివారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైసిపి నియోజకవర్గ కన్వీనర్ చినమిల్లి వెంకట రాయుడు, సీనియర్ నాయకులు గూడూరి ఉమాబాల, వేండ్ర వెంకటస్వామి, కామన నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు కోనాల భీమారావు, చెల్లబోయిన రంగారావు, మల్లుల సీతారామప్రసాద్, ఆలిండియా ఫార్వార్డ్ బ్లాక్ నాయకులు లంకా కృష్ణమూర్తి, బిఎస్‌పి నాయకులు మురాల రత్నరాజు, మాజీ కౌన్సిలర్ భూసారపు సాయి సత్యనారాయణ, గంటా సుందర్ కుమార్, చిగురుపాటి స్వామిరాజు తదితరులు మాట్లాడారు. ఉండి ఎంఎల్ఎ, డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణరాజు తన నియోజకవర్గంలోని తన ప్రాంతంలోనే కలెక్టరేట్‌ను నిర్మించాలన్న పంతాలు, పట్టింపులు వదులుకోవాలన్నారు.

అఖిలపక్ష సమావేశంలో నేతలు

భీమవరం నియోజకవర్గంలోనే కలెక్టరేట్ నిర్మాణం

జనసేన నాయకుడు వబిలిశెట్టి రామకృష్ణ

భీమవరం ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ప్రతినిధిగా జనసేన పార్టీ నాయకుడు వబిలి శెట్టి రామకృష్ణ అఖిలపక్షానికి వచ్చి శాసనసభ్యుని అభిప్రాయాన్ని తెలిపారు. పట్టణం, పట్టణ పరిసరాల్లోనే కలెక్టరేట్ నిర్మాణం అవుతుందని, గతంలో ఇచ్చిన 124 జిఒ ప్రకారం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ కాని, మరింతగా ప్రజలకు అనువుగా, అనుకూలంగా, ఆమోదయోగ్యంగా ఉండే ప్రాంతంలోనే కలెక్టరేట్ నిర్మా ణం అవుతుందని చెప్పారు. కలెక్టరేట్ శంకుస్థాప న కు డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ వస్తారని తెలిపారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే ఉపేక్షించం

కలెక్టర్ చదలవాడ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

లింగ నిర్ధారణ పరీక్షలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహించాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ నాగరాణి అధ్యక్షతన జిల్లా స్థాయి మల్టీమెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశంలో పిసి అండ్ పిఎన్ డిటి యాక్ట్ అమలు, ఎఆర్‌టి, సరోగసి యాక్ట్ అమలుపై సమీక్షించారు. తొలుత గత సమావేశంలో తీసుకున్న తీర్మానాలు కార్యాచరణపై చర్చించారు. జిల్లాలో పిసి అండ్ పిఎన్ డిటి యాక్ట్ అమలు తీరులో భాగంగా స్కానింగ్ సెంటర్ల తనిఖీలు, డెకాయ్ ఆపరేషన్లు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించకూడదని, తనిఖీల్లో పట్టుబడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లాలోని 161 స్కానింగ్ సెంటర్లను ప్రతి మూడు నెలలకు ఒకసారి పూర్తి స్థాయిలో తనిఖీ చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అకారణ అబార్షన్లు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎస్‌పి అద్నాన్ నయీం అస్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జి.గీతాబాయి, ఫాగ్సీ ప్రతినిధి డాక్టర్ నరసవాణి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ ఎంవిఎస్.భద్రిరాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

కనీస మద్దతు ధర వచ్చేలా చూడాలి

అధికారులకు జెసి రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశాలు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

కర్నూలు ఉల్లి రైతులకు కనీస మద్దతు ధర వచ్చేలా చూడాలని సంబంధిత అధికారులను జెసి రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. తాడేపల్లిగూడెం బ్రహ్మానందరెడ్డి హోల్‌సేల్ మార్కెట్‌ను ఆయన శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. కర్నూలు నుంచి వచ్చిన ఉల్లిపాయలకు ధర ఎందుకు తక్కువగా ఉందో, రైతులకు ఎందుకు గిట్టుబాటు ధర రావడం లేదోనని పలు విషయాలను వ్యాపారులను, రైతులను జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కర్నూలు నుంచి వచ్చిన ఉల్లిపాయలు రైతు బజార్‌లో అమ్మే విధంగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

అనారోగ్యంతో వీరరాఘవరెడ్డి మృతి

పలువురి సంతాపం

ప్రజాశక్తి - పెనుమంట్ర

మండలంలోని నెగ్గిపూడి గ్రామానికి చెందిన శ్రీ వినాయక ఆటో యూనియన్ స్థాపక, గౌరవ అధ్యక్షులు తమనంపూడి వీర రాఘవరెడ్డి (57) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మూడున్నర దశాబ్దాల కాలంగా మార్టేరు పంచ గ్రామాల పరిధిలో పాసెంజర్ మెటాడోర్ వాహనాల నుంచి ఆటో వాహనాల వరకు వాటిని నడిపే కార్మికులందరికీ అండ దండలు అందించిన వీర రాఘవరెడ్డి మృతికి పలువురు కార్మికులు సంతాపం తెలిపారు. ఆటో యూనియన్ అధ్యక్షులు నెల్లి రాజేష్, మదర్ థెరిస్సా హెల్పింగ్ అసోసియేషన్ స్థాపకులు డాక్టర్ సాక రాజు, కోటా శేఖర్, జె.చిన్నా, కలగట వెంకటేశ్వరరావు, గాంధీ, చంటి, పైపూరి రవి, పెదపాటి సురేష్ బాబు, పమ్మి సుధాకర్, పిల్లి రాజ్ కుమార్, తదితరులు సంతాపం తెలిపారు.

లెక్చరర్లను నియమించాలని వినతి

ఏలూరు అర్బన్ :నగరంలో రామకోటి సమీపంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్లస్ లోని ఇంటర్ విద్యార్థులకు జువాలజీ లెక్చరర్‌ను, పెదవేగిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్లస్‌లో కామర్స్ లెక్చరర్‌ను నియమించాలని కోరుతూ పిడిఎస్‌ఒ నేతలు కోరారు. ఈ మేరకు డిఇఒ ఎం.వెంకటలక్ష్మమ్మకు శనివారం వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కోశాధికారి ఎల్.భాను, పట్టణ కమిటీ సభ్యులు అఖిల్, నిఖిల్, హేమ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వైద్యులు

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా సీతంపేట బిసి బాలికల సంక్షేమ పాఠశాలలో విద్యార్థినులకు కొయ్యలగూడెం నేత్ర వైద్యుడు సిహెచ్.చక్రవర్తి కంటి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 264 మందికి పరీక్షలు చేయగా 17 మందికి దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించి కళ్ల జోళ్ల కోసం ఏలూరు అంధత్వ సంస్థకు సమాచారం ఇచ్చారు. బయ్యన్నగూడెం పిహెచ్‌సి ఆరోగ్య విస్తరణాధికారి ఎల్.సుబ్రహ్మణ్యం, బిసి బాలికల సంక్షేమ పాఠశాల ప్రిన్సిపల్ కె.జ్యోతి, సూపర్‌వైజర్ భాషా, హాస్టల్ వార్డెన్ కె.లక్ష్మీదుర్గ, స్టాఫ్ నర్స్ బి.రజిని, ఎంఎల్‌హెచ్‌పి చైతన్య, ఎఎన్ పి ఉమ,ఆశ కోమలి పాల్గొన్నారు.

మానవత సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సేవా కార్యక్రమాలు అభినందనీయమని పలువురు అన్నారు. మండలంలోని గురువాయిగూడెం మానవత కమ్యూనిటీ హాలులో మానవత జంగారెడ్డిగూడెం అధ్యక్షులు అల్లూరి రామకృష్ణ అధ్యక్షతన కార్యదర్శి తుట్టగుంట మధుకుమార్ నిర్వహణలో శనివారం నెలవారీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోకుల తిరుమల పారిజాత గిరి ధర్మకర్తల మండలి అధ్యక్షులుగా నియమితులైన అల్లూరి రామకృష్ణను, శ్రీనివాసపురం సొసైటీ అధ్యక్షులుగా నియమితులైన శ్రీ గంధం గోపాల్‌ను, ఇటీవల జర్మనీలో జరిగిన వరల్డ్ ట్రాన్స్ ప్లాంట్ గేమ్స్ 2025 రేస్ వాక్‌లో భారతదేశం తరపున పాల్గొని ద్వితీయ బహుమతి (సిల్వర్ మెడల్) అందుకున్న జంగారెడ్డిగూడెం నివాసి, జంగారెడ్డిగూడెం అటవీ సెక్షన్ అధికారి సుంకర నాగ వాసు నాయుడులను సన్మానించారు. సెప్టెంబర్ నెలలో మానవత చేసే కార్యక్రమాల గురించి చర్చించారు. ఈ సమావేశంలో మానవత సెంట్రల్ కమిటీ, జిల్లా కమిటీ, పర్యావరణ పరిరక్షణ కమిటీ, ఆత్మీయ సహకార కమిటీ, మానవత మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు

విద్యార్థులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి - ముసునూరు

జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. మండల కేంద్రమైన ముసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు కబాడీ, కోకో, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు వ్యాయామ ఉపాధ్యాయులు హేమ తమ సొంత ఖర్చులతో ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం డి.శైలజ, ఉపాధ్యాయులు గంగుల నాగేశ్వరరావు, మానికల శ్రీను మాస్టార్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బహుమతులు పొందిన విద్యార్థులు

ముఖ్య వార్తలు

ఆదివారం 31 ఆగస్టు 2025



చెక్కులు అందిస్తున్న ఎంఎల్ఎ బడేటి చంటి

సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ప్రజల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఏలూరు ఎంఎల్ఎ బడేటి చంటి అన్నారు. ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో శనివారం సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతోన్న 34 మందికి సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.25,87,894 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఐదుగురికి రూ.20.50 లక్షల విలువైన ఎల్‌ఒసిలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, ఇడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు మల్లెపు రాము, ఆర్‌ఎన్‌ఆర్ నాగేశ్వరరావు, పైడి వెంకట్రావు, డివిజన్ ఇన్‌ఛార్జులు జాగాని సంతోషి తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

ప్రజాశక్తి- ముదినేపల్లి

ముదినేపల్లి ఎస్‌జివి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం బాల్య వివాహాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు కైకలూరు జెసిజె, జెఎఫ్‌సిఎం కోర్టు న్యాయమూర్తి ఎం.శివకిరణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన బాల్య వివాహాలు జరగకుండా కళాశాల విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. విద్యార్థులకు చట్టాల గురించి తెలియజేసి యుక్త వయసులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ వీరభద్రరావు, కళాశాల ప్రిన్సిపల్ మూర్తి, పలువురు న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

కిశోర వికాసంపై అవగాహన

ప్రజాశక్తి - టి.నరసాపురం

బాల బాలికలు కిశోర వికాసంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా బాలల సంరక్షణ యూనిట్ ప్రొటెక్షన్ అధికారి సిహెచ్.శ్రీకాంత్ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల బాలికలకు కిశోర వికాసంపై టి.నరసాపురం సెక్టార్ సూపర్‌వైజర్ ఎం.లక్ష్మి అధ్యక్షతన శనివారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్యదర్శి ఎస్‌డి నిలోఫర్, అంగన్వాడీ కార్యకర్తలు మార్తమ్మ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

13న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 13వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహిం చనున్నట్లు మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, 15వ అదనపు జిల్లా జడ్జి ఎ.నాగశైలజ తెలిపారు. నూజివీడులో జడ్జి నాగశైలజ శనివారం మాట్లాడుతూ కేసుల పరిష్కారానికి సుము ఖంగా ఉన్న కక్షిదారులు రాజీకి అవకాశం ఉన్న కేసులను పరిష్క రించుకోవాలన్నారు. రాజీకి రాగలిగిన కేసులు న్యాయవాదుల ద్వారా పరిష్కారమయ్యేందుకు కృషి చేయాలని చెప్పారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సబ్ ఇన్‌స్పెక్టర్ వి.క్రాంతికుమార్ విద్యార్థులకు సూచించారు. దర్భగూడెం పీటర్ అండ్ పౌల్ స్కూల్‌లో మాదక ద్రవ్యాల నిరోధం, పోక్సో చట్టాలు, సైబర్ నేరాల వల్ల కలిగే అనర్థాలపై శనివారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ విద్యార్థినుల పట్ల ఎవరైనా అసభ్యకరంగా మాట్లాడినా ఫోన్‌లలో బెదిరించడం వంటివి చేస్తే పోక్సో కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అమలకుమార్, సిస్టర్స్, ఉపాధ్యాయ సిబ్బంది ఏసురత్నం, సింధూ, వంశీ, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సిపిఎం నేత విమల కన్నుమూత

సిపిఎం పతాకాన్ని కప్పి నివాళులర్పిస్తున్న జిల్లా కార్యదర్శి రవి

ఆశ్రం ఆసుపత్రిలో భౌతికకాయాన్ని అందిస్తున్న బలరాం, రవి, నేతలు

సంతాప సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

సిపిఎం నేత గారపాటి విమల (94) స్థానిక ఎన్‌ఆర్‌పేటలోని తన స్వగృహంలో శనివారం ఉదయం మరణించారు. విమల సిపిఎంలో సుదీర్ఘకాలం పని చేశారు. ఉపాధ్యాయ, మహిళా ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారు. విమల భర్త గారపాటి తాతన్న సోదరుడు గారపాటి సత్యనారాయణ ఏలూరు నుండి సిపిఐ తరపున ఎంఎల్‌ఎగా పని చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రజా సమస్యలపై పోరాడిన కుటుంబ వారసత్వాన్ని విమల కొనసాగించారు. నూజివీడుకు చెందిన అమరజీవి పాతూరి వెంకటేశ్వరావుకు విమల స్వయానా సోదరి. విమల భర్త గారపాటి తాతన్న ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ తరపున సాగించిన పోరాటాల సందర్భంగా మూడున్నర సంవత్సరాలు జైలు జీవితం గడిపారు.

విమల 1937 జూన్ 28న కృష్ణా జిల్లా గుడివాడ తాలూకా నందివాడ మండలం పెదలింగాల గ్రామంలో జన్మించారు. 1957లో ఆమె ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించారు. విద్యారంగ అభివృద్ధికి, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి, యుటిఎఫ్ అభివృద్ధికి విశేష కృషి చేశారు. 1995లో ఉద్యోగ విరమణ తర్వాత ఐద్వా ఏలూరు డివిజన్ కార్యదర్శిగా, జిల్లా ఉపాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆమె భౌతికకాయాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, బి.బలరాం, రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి విమల భౌతికకాయంపై సిపిఎం పతాకాన్ని కప్పి విప్లవ జోహార్లు అర్పించారు. ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ విమల ప్రజా ఉద్యమాల్లో చేసిన సేవలను కొనియాడారు. విమల భౌతికకాయంపై ఐద్వా పతాకాన్ని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పి.హైమావతి, ఎ.శ్యామలారాణి కప్పి నివాళులర్పించారు.

ప్రజాపోరాటాలకు తీరని లోటు

గారపాటి విమల మృతి ప్రజా పోరాటాలకు తీరని లోటు అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరావు, బి.బలరాం అన్నారు. వారు మాట్లాడుతూ ప్రజా పోరాటాల పట్ల విశ్వాసంగా ఉంటూ తుది శ్వాస విడిచే వరకూ అంకితభావంతో పని చేశారని కొనియాడారు.

భౌతికకాయం ఆశ్రం మెడికల్ కళాశాలకు అందజేత

బతికున్నప్పుడు ప్రజా ఉద్యమాల ద్వారా సేవలందించిన విమల మరణానంతరం కూడా ప్రజలకు ఉపయోగపడాలనే ఉద్దేశంతో విమల తన మరణం తర్వాత భౌతికకాయం వైద్య పరిశోధనలకు ఉపయోగపడాలని కోరుకున్నారు. ఈ నేపథ్యంలో ఏలూరులోని ఎన్‌ఆర్‌పేటలో విమల స్వగృహం నుండి అంతిమయాత్ర ఫైర్‌స్టేషన్ సెంటర్, పాత బస్టాండ్ మీదుగా ఆశ్రం హాస్పిటల్ వరకూ సాగింది. ఈ సందర్భంగా వసంతమహల్ సెంటర్ వద్ద మహిళా సంఘం కార్యకర్తలు పెద్దసంఖ్యలో ఆమెకు నివాళులర్పించారు. జోహార్లు అర్పిస్తూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. రాష్ట్ర నాయకురాలు శ్రీదేవి, సిఐటియు నాయకురాలు ఎం.నాగమణి, పలువురు జిల్లా నాయకులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. అనంతరం భౌతికకాయాన్ని ఆశ్రం మెడికల్ కళాశాలలో వైద్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఆశ్రం మెడికల్ కళాశాల వద్ద సిపిఎం నాయకులు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య, ఎఐటియుసి నాయకులు శ్రీనివాస డాంగే, కడుపు కన్నయ్య, సిపిఎం జిల్లా నాయకులు డిఎన్‌విడి.ప్రసాద్, ఆర్.లింగరాజు, కె.శ్రీనివాస్, ఎం.నాగమణి, పివి.రామకృష్ణ, నగర కార్యదర్శి పంపన రవికుమార్, నాయకులు వైఎస్.కనకారావు, జె.గెపీ తదితరులు పాల్గొన్నారు.

అగ్రనేతల సంతాపం

గారపాటి విమల మృతి పట్ల సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు (ఢిల్లీ), రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు (విజయవాడ), వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ (ఢిల్లీ), సిఐటియు రాష్ట్ర నాయకులు స్వరూపరాణి, వి.ఉమామహేశ్వరరావు (విజయవాడ) సంతాపం తెలుపుతూ తమ సందేశాలు పంపించారు. విమల మరణంతో ఆవేదనకు గురయ్యామని, విమల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అలాగే సిపిఎం పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్, ఏలూరు జిల్లా పూర్వ కార్యదర్శి చింతకాయల బాబూరావు విమల మృతి పట్ల సంతాపం తెలిపారు.

మంచినీళ్లు అడిగితే కేసులు పెడతారా

కమిషనర్ తీరుపై కౌన్సిలర్ల నిరసన

ఆకివీడు: మంచినీళ్లు అడిగితే ప్రజలు, సిపిఎం నేతలతోపాటు కౌన్సిలర్లపైనా కేసులు పెడతారా అంటూ వైసిపి కౌన్సిలర్లు ఆందోళన చేపట్టడంతో నగర పంచాయతీ సమావేశం స్తంభించిపోయింది. స్థానిక నగర పంచాయతీ పాలకవర్గ సమావేశం శనివారం సాయంత్రం ఛైర్‌పర్సన్ జామి హైమావతి అధ్యక్షతన జరిగింది. సమావేశం ప్రారంభమవ్వగానే వైసిపి కౌన్సిలర్లు శ్రీనివాసరెడ్డి, గేదెల అప్పారావు తమ సీట్లలో నుండి లేచి హాలు మధ్యలో నేలపై బైఠాయించారు. వారికి ఛైర్‌పర్సన్ సహా మరో పదిమంది కౌన్సిలర్లు మద్దతు పలికారు. 15 రోజుల క్రితం శాంతినగర్ రైల్వేగేటు దాటాక దుంపగడప మార్గంలోని శివాలయం వీధి దగ్గర మంచినీటి వాల్వును నగర పంచాయతీ సిబ్బంది కట్టేయడానికి వచ్చినప్పుడు స్థానికులు, సిపిఎం నేతలతో కలిసి వైసిపి కౌన్సిలర్లు అడ్డుకున్నారు. దీంతో సిపిఎం నేతలతోపాటు ఇద్దరు వైసిపి కౌన్సిలర్లపై కమిషనర్ పోలీసులకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించారు. మంచినీళ్లు అడిగితే కేసులు పెడతారా అంటూ అధికారులపై తీవ్రంగా మండిపడ్డారు. ఆ సమయంలో చైర్పర్సన్ హైమావతి కలుగజేసుకొని దీనిపై కమిషనర్ స్పందించాలనీ కోరారు. చైర్ ర్సన్ ఆదేశంతో మాట్లాడిన కమిషనర్ కష్ణమోహన్ పోలీసులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాననడంతో సభ్యులు శాంతించారు.